



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
సోమవారం 20 అక్టోబర్ 2025 పేజీలు : 10


# విగ్రహాల ధ్వంసం కలకలం !





# 30 ఏళ్ల తర్వాత మళ్లీ చట్ట సవరణ. ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత



ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయంతో. 30 ఏళ్లుగా అమల్లో ఉన్న నిబంధనకు బ్రేక్ పడనుంది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ 1994లో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేసింది. గత సంవత్సరం డిసెంబరులో దీన్ని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా నిర్ణయించగా.. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం

# అన్నవరం,పంచారామ క్షేత్రాలు దర్శన యాత్రకు ప్రత్యేక బస్సు



అన్నవరం, పంచారామ క్షేత్రాలకు నాగర్ కర్నూల్ డిపో నుండి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు.

# శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములిచ్చిన నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్

శ్రీశైలం నిర్వాసితుల జీవితాల్లో తొలగని చీకట్లు

మూడున్నర దశబ్దాలుగా అమలు కాని శ్రీశైలం నిర్వాసితుల జీఓ.98

శ్రీశైలం నిర్వాసితుల భవిష్యత్ కార్యచరణపై చర్చించి, మంత్రులను ఎలా కలవాలన్న దానిపై నిర్ణయాలు తీసుకున్నారు.

శ్రీశైలం నిర్వాసితుల అత్యవసర సమావేశం పెబ్బేరు కేంద్రంగా చర్చలులి

మంత్రుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలని చిన్నంబావి మండల లీడర్లకు నిర్వాసితుల విజ్ఞప్తి


చిన్నంబావి, మండలం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పెబ్బేరు వద్ద ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ కార్యాలయంలో నందు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు జిల్లాల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీశైలం నిర్వాసితులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి యనుమల రేవంత్ రెడ్డి గత మూడు నెలల క్రిందట జటప్రోల్ గ్రామంలోని బహిరంగ సభలో ఇచ్చిన హామీ పై ప్రభుత్వం వెంటనే అములు చేపట్టాలని కోరారు. "గత మూడున్నర దశాబ్దాలుగా అమలు కాని జీఓ.98 ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. అర్హత మేరకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలి. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి" నిర్వాసితులు వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిర్వాసితులు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి, మూడు జిల్లాల కలెక్టర్లతో నిర్వాసితుల సమస్యలపై మంత్రులు ప్రత్యేక సమావేశం నిర్వహించేలా మండల నాయకులు ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,




ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ మల్లు రవిలను నిర్వాసితులకు ముఖ్యమంత్రిని కల్పించేలా ప్రయత్నాలు చేయాలని కోరారు. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్పందిస్తూ, "నిర్వాసితుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని . మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఈ సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో డాగో జీరావు, ఎస్. శ్రీనివాసులు, గోవిందు, వెంకటంపల్లి నరసింహ, చెల్లెపాడు శ్రీనివాసులు తదితర నిర్వాసితులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు. నిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలకు త్వరిత పరిష్కారం లభించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.సమావేశంలో నిర్వాసితుల భవిష్యత్ కార్యచరణపై చర్చించి, మంత్రులను ఎలా కలవాలన్న దానిపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మూడు తాలూకాల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.కొల్లాపూర్ తాలూకా నుండి: మంచాలకట్ట. బాలయ్య, బెక్కెం కాంతయ్య, పెద్ద మారూర్ యస్. శ్రీనివాసులు, కొప్పునూర్ కాశన్న, జటప్రోల్ షబ్బీర్, చెల్లెపాడు చిన్న నరసింహ.వనపర్తి తాలూకా నుండి: గుమ్మడం హరి కుమార్ రెడ్డి పురుషోత్తం, మహేష్, యాపర్ల దామోదర్,అల్లంపూర్ తాలూకా నుండి కూడవెల్లి ఎం కృష్ణ బైరంపల్లి శ్రీనివాసులు గుందిమల్ల నుండి ఆనంద్ క్యాతూర్ నుండి రామకృష్ణ మారు మునగాల డాక్టర్ రఫిక్ పెంచికలపాడు కురుమూర్తి అనిల్ కుమార్ పల్లెపాడు ఈ సమావేశానికి నిర్వాసితులు మూడు జిల్లాల నిర్వాసితులు పాల్గొన్నారు నిర్వాసితుల కమిటీ డాగోజ గోవిందు శ్రీనివాసులు ఇరిగేషన్ రిటైర్డ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి,సుధాకర్ నాయుడు, ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు నిర్వాసితులు పాల్గొన్న గుమ్మడం శేఖర్ వెంకటంపల్లి నరసింహ చెల్లెపాడు శ్రీనివాసులు పెద్ద మారు ఉత్తరాయ గౌడ్ శ్రీనివాసులు రాజు మాబుమియా రఫీ భాష కొత్తకోట కృష్ణ కొల్లాపూర్ రామకృష్ణ నటరాజ్ బిచ్చన్న బెక్కెం కాంతయ్య శీను శ్యామల ఉషన్ నాయుడు రాజుశెట్టి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వీపనగండ్ల మండల కేంద్రంలో క్రికెట్ పోటీలు.





వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల కేంద్రంలోని దీపావళి పాము కాటు, పండుగను పురస్కరించుకొని వీపనగండ్ల మండల కేంద్రంలో క్రికెట్ పోటీలను వీపిఎల్ సీజన్ -5 ఏపీఎల్ సీజన్ -2 క్రికెట్ టోర్నమెంటును మండల అధ్యక్షులు గోధుల బీరయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు ముంత మల్లయ్య యాదవ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాల్ రెడ్డి,ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ పోటీల్లో యువత శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో అవసరమని వారు అన్నారు. అదేవిధంగా క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి కలిసికట్టుగా ఉన్నప్పుడే విజయాలు సులభంతరంగా ఉంటాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి యాదయ్య గోపి, పాము నాగులు రాఘవేందర్ రెడ్డి నారాయణ సమీర్ మీసాల నాగరాజు నరేందర్ దయ్యపు రాజు మద్దిలేటి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం,పంచారామ క్షేత్రాలు దర్శన యాత్రకు ప్రత్యేక బస్సు






**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 19ప్రజా జ్యోతి** అన్నవరం, పంచారామ క్షేత్రాలకు నాగర్ కర్నూల్ డిపో నుండి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఇఈ బస్సు 30 అక్టోబర్ 2025 రోజున రాత్రి 8 గంటలకు నాగర్ కర్నూల్ డిపో నుండి బయలుదేరి 31 అక్టోబర్ రోజున అన్నవరం చేరుకుని అన్నవరంలో సత్యనారాయణ స్వామి దర్శనం అనంతరం సామర్లకోట, ద్రాక్షారామం దర్శనం చేసుకొని పాలకొల్లులో బస చేసి తేది 01 నవంబర్ 2025 రోజున పాలకొల్లులో దర్శనం అనంతరము,భీమవరం,అమరావతి దర్శనం తరువాత మంగళగిరి చేరుకొని అక్కడ దర్శనం చేసుకుని విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం అనంతరం 02 నవంబర్ ఉదయం నాగర్ కర్నూల్ చేరుకుంటుంది.యాత్రకు చార్జీ పెద్దలకు 3,000 గా నిర్ణయించడం జరిగిందని డిఎం యాదయ్య తెలిపారు.ఇతర వివరాలకు 9490411590 - 9490411591, .8374672967 శ్రామీ-చీ+ఖూరి 7382824584 శ్రివీ-చీ+ఖూరి :9959226288 లో సంప్రదించాలని తెలిపారు.

# మార్చాలలో ఘనంగా గ్యార్మి షరీఫ్ పండుగ.

**కల్వకుర్తి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ పండుగను నిర్వహించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కుల మత లకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు సునీత వెంకట్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్



రెడ్డి, నిజాముద్దీన్, తాండ్రతిరుపతయ్య,తాజుద్దీన్,మాజీ వార్డు సభ్యులు గౌసుద్దీన్, ఖాదర్ ,ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ధ్వంసం కలకలం !





**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 19ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండల పరిధిలోని బాణాల గ్రామంలో శనివారం,ఆదివారం వరుసగా రెండు రోజులు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటన కలకలం రేపుతుంది.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం శనివారం హనుమంతుడి విగ్రహాన్ని విరగొట్టిన సంఘటనను మరవ కముందే నేడు (ఆదివారం) విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసారు. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు తమఆరాధ్య దైవానికి జరిగి అపచారాన్ని తలుచుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు. హిందూ సమాజాన్ని,హిందువుల నమ్మకాలను అపహాస్యం చేస్తూ విద్వేషకారులు విర్రవీగుతున్నారని పండగ ముందు హిందువుల మనోభావాలను దెబ్బతీసే దుశ్చర్యలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించి శాంతియుత వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తలుపునూరు గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక



**రేవల్లి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి).**వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతనంగా ఎన్నుకోబడింది నూతన అధ్యక్షులు:- గురగాల కుర్మయ్య, ఉపాధ్యక్షులు:- బోడ శ్రీను, ప్రధాన కార్యదర్శి:- బూడిద దేవేందర్, కోశాధికారి:- కేతపల్లి రాజు, సలహాదారులు:- వి. చిన్న రాములు, కుంటి మధు, ప్రచార కార్యదర్శులు:- బీ. వేణు, కల్మూరి కిరణ్, వీ.రాజేందర్ ఎన్నుకొని కమిటీని పూర్తి చేయబడి, ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం బాధ్యతలు స్వీకరించారు.

## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

**-నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కే. సురేష్ కుమారుడికి ఆర్థిక సహాయం చేసిన కేతపాగ విజయ్ కుమార్**



**చిన్నంబావి మండలం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం, పెద్ద మారూర్ గ్రామానికి చెందిన కేతపాగ సురేష్ కుమారుడు ప్రస్తుతం హైదరాబాద్ నీలోఫర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కేవీక్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కేతపాగ విజయ్ కుమార్ గారు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, వైద్య చికిత్స కోసం రూ. 5000/- ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, బంధుమిత్రులు విజయ్ కుమార్ గారి సానుభూతి భావాన్ని అభినందిస్తూ "అవసర సమయంలో చేసిన ఈ సహాయం నిజంగా ఎంతో మానవీయంగా ఉంది" అని ప్రశంసించారు.వైద్య సహాయం అందించినందుకు సురేష్ కుటుంబం విజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 22 నుండి రామాలయంలో కార్తీక మాస పూజలు

**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 19 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ విశ్వవాసు నామ సంవత్సరంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు ఈ నేల 22నుండి నవంబర్ నెల21వరకు ప్రత్యేకంగా సామూహిక కార్తీక దీపారాధన,కార్తీక ఆకాశదీపోత్సవం, పరమశివునికి ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు,విష్ణు సహస్ర పారాయణం నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.ఈ నేల 22 బుధవారం సాయంత్రం 6:30గంటలకు సామూహిక కార్తిక ఆకాశదీపోత్సవం ప్రారంభం అవుతుందని బుధవారం ఉదయకాలంలో, ప్రదోషకాలంలో పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించినున్నట్లు తెలిపారు.కార్తీక ఆకాశదీపం అనంతరం ప్రతిరోజు సామూహికంగా విష్ణు సహస్ర నామ పారాయణం పఠనం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేస్తారని అన్నారు.కార్తీక మాసంలో తులసి,శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రతిరోజు సామూహిక కార్తిక దీపారాధనలోభక్తుల గోత్ర నామాల తోపాటు వేద మంత్రో చరణాల మధ్య నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని కోరారు.



# 30 ఏళ్ల తర్వాత మళ్లీ చట్ట సవరణ.ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత.

### సర్పంచులు గా నిలబడే అభ్యర్థులకు మళ్లీ చిగురించిన ఆశలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి.** ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయంతో. 30 ఏళ్లుగా అమల్లో ఉన్న నిబంధనకు బ్రేక్ పడనుంది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ 1994లో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేసింది. గత సంవత్సరం డిసెంబరులో దీన్ని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా నిర్ణయించగా.. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించారు. అయితే, తెలంగాణలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారిని పోటీకి అనుమతించేందుకు మంత్రిమండలి నిరాకరించింది. ఇటీవల స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో నిబంధన ఎత్తివేత కోసం మళ్లీ వినతులు వస్తున్నాయి. దీంతో తాజాగా మంత్రిమండలి ఇందుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఇలా ప్రక్రియ. మంత్రిమండలి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు. ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో ఈ నిబంధన ఎత్తివేతకు అనుసరించిన విధానాన్ని అధ్యయనం చేస్తారు. అనంతరం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. మంత్రిమండలి సమావేశంలో దీన్ని ప్రవేశపెడతారు.ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలుంటే అనర్హులనే నిబంధన ఎత్తివేత కోసం పంచాయతీరాజ్ చట్ట సవరణకు నిర్ణయం తీసుకుంటారు.శాసనసభ సమావేశాలు ఇప్పట్లో లేనందున ఆర్డినెన్స్ జారీ చేస్తారు.అది గవర్నర్ ఆమోదం పొందితే అమల్లోకి వస్తుంది.ఎన్నికలు ఆలస్యమైతేనే.ఈనెల 23న జరిగే మంత్రిమండలి సమావేశంలో స్థానిక ఎన్నికలను పాత రిజర్వేషన్లతో వెంటనే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న పక్షంలో ఆ మేరకు ప్రక్రియ ప్రారంభమవుతుంది. సమయం ఎక్కువగా ఉండదు కాబట్టి ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ అమలు సాధ్యం కాదని. పాత నిబంధనతోనే ఎన్నికలు జరుగుతాయని అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమైతేనే ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాయి. మన రాష్ట్రంలో సమాచారం ఉంది ఆనీ మండలాలలో అన్న పొలిటికల్ లీడర్లల. మేధావులఅభిప్రాయలు.

## వైన్స్ షాప్ ల దరఖాస్తుల స్వీకరణ పూర్తి



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 19ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలో 2025 2027 పాలసీ సంవత్సరానికి వైన్స్ షాప్స్ దరఖాస్తుల స్వీకరణ పూర్తి అయిందని, మొత్తం 67 వైన్స్ షాపుల ద్వారా దరఖాస్తులు అందాయని జిల్లాఎక్సయిజ్ అధికారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 18, 2025 నాటికి మొత్తం 756 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. ఇప్పటికి మొత్తం 1,424 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ లిమిట్స్ వారీగా నాగర్‌కర్నూల్ స్టేషన్ లిమిట్స్ లో 424 ,కొల్లాపూర్ లో 187, తెల్కపల్లి లో 146, కల్వకుర్తి లో 430,అచ్చంపేట్ 237 వచ్చాయని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి తెలిపారు.

## ఉదండాపూర్ భూ సేకరణలో అక్రమాలు

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ నేత డిమాండ్



**జడ్చర్ల, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి** ఉదండాపూర్ జలాశయం కోసం చేపట్టిన భూ సేకరణలో జరిగిన అక్రమాలపై బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యంబి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలకు రైతులు బాధ్యులు కాదని, అసలు బాధ్యులు రెవెన్యూ అధికారులు మరియు సంబంధిత రాజకీయ నాయకులేనని పేర్కొన్నారు. అక్రమంగా 3 కోట్ల రూపాయల రికవరీ రైతులపై కాకుండా తప్పు చేసిన అధికారులపై జరగాలని ఆయన డిమాండ్ చేశారు. "రైతులు అమాయకులు, నిరక్షరాశులయిన వారిపై చర్యలు అన్యాయమని, తప్పు చేసిన అధికారులపై విచారణ జరిపి, అందుకు కారణమైన అధికారులను సస్పెండ్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత విషయంలో బాధ్యులపై అవసరమైతే పెన్షన్ నిలిపివేయాలి" అని బాలకృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు.

## మానవత్వం చాటుకున్న బండరాయిపాకుల గ్రామస్తులు

### -36,000 రూ" మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ంవల్లి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి)** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎత్తపు మురళి చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే దీంతో బండరాయపాకుల గ్రామానికి చెందిన కొందరు సన్నిహితులు 36వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం వారు ఎత్తపు మురళి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.

# జర్నలిస్టుకు దీపావళి శుభాకాంక్షలతో చిరుకానుక పంపిన కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లేని సుధాకర్ రావు

**చిన్నంబావి మండలం అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని తెలంగాణ బెల్లం చాయ్ దగ్గర సమావేశమైన విలేకరులకు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు గారు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా చిరుకానుక స్వీట్ బాక్స్‌లు పంపించారు. ఈ స్వీట్ బాక్స్‌లను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి గారు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ జర్నలిస్టుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "విలేకరులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. అలాంటి జర్నలిస్టులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్న కానుక రూపంలో మా నాయకుడు ఎల్లేని సుధాకర్ రావు గారు ప్రేమగా ఈ స్వీట్స్ పంపారు" అని తెలిపారు. జర్నలిస్టులు ఈ సందర్భంగా మాట్లాడుతూ "మాకు గుర్తింపు ఇచ్చి, పండుగ ఆనందంలో భాగస్వామ్యం చేసిన ఎల్లేని సుధాకర్ రావు గారికి, ఆయన బృందానికి హృదయపూర్వక



ధన్యవాదాలు. మీ నాయకునికి, బీజేపీ కార్యకర్తలకు మా తరపున కూడా దీపావళి శుభాకాంక్షలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు జర్నలిస్టులు ఉన్నారు

# కేశంపేట పాత తండాలో 80 మంది బిజెపి పార్టీలో చేరిక

==పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

==గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్, రేవల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్

**రేవల్లి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ).** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కేశంపేట పాత తండాలో భారతీయ జనతా పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎగరవేయడం జరిగింది అనంతరం వారు ర్యాలీతో సభ సమావేశానికి హాజరయ్యారు అనంతరం పలు పార్టీల నుండి దాదాపు 80 మంది బిజెపి పార్టీలో గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ అలాగే మండల అధ్యక్షులు బాలు నాయక్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. వీరిని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. స్థానిక ఎన్నికలలో అధికార పార్టీ కన్నా ఎక్కువ సీట్లు మనమే గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. నా చివరి శ్వాస



వరకు నేను బిజెపితోనే ఉంటానని ఆయన ఈ సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, వివిధ పార్టీ జిల్లా ముఖ్య నేతలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

ుదీపావళి పండగను ప్రజలందరూ

ఆనందోత్సాహాలతో జాగ్రత్తగా జరుపుకోవాలి

కలెక్టర్? బాదావత్? సంతోష్?

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా ప్రజల జీవితాల్లో దీపావళి పండగ కోటికాంతులు నింపాలని నాగర్?కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్? సంతోష్? అన్నారు. దీపావళి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్? సంతోష్? మాట్లాడుతూ... చీకటి నుంచి వెలుగులోకి... చెడుపైన మంచి... దుష్టశక్తులపైన దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేస్తూ పండగను ఆనందోత్సాహాలతో కుటుంబసభ్యుల మధ్య జరుపుకోవాలని కోరారు. పండగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండగను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. నాగర్? కర్నూల్? జిల్లా ప్రజలందరికీ, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ సకల శు భాలు, సంపదలు, సౌభాగ్యాలు కలిగి ప్రతి ఇంటా కోటి ఆనంద



దీపాలు వెలగాలని కలెక్టర్ బాదావత్? సంతోష్? ఆకాంక్షించారు.

## అక్రమంగా మొరం టిప్పర్ పట్టుకున్న ఎస్సై

**( ప్రజా జ్యోతి) అక్టోబర్ /19/10/2025/** కృష్ణ మండల పరిధిలోని పోలీస్ సిబ్బంది హిందూపూర్ దగ్గర ఆదివారం ఉదయం 12 గంటలకు వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక టిప్పర్ 5096 అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపి తనిఖీ చేయగా ఆ టిప్పర్ నిండా



మొరం ఉన్నది, అనుమతులు లేకుండా నడుపుతున్నందున అట్టి టిప్పర్ ను స్టేషన్ కు తరలించి, డ్రైవర్ ఓనర్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ఐ నవీద్ తెలిపినారు.

## ప్రయాణికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**కల్వకుర్తి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండల పరిధిలోని నీ మార్చాల, కుర్మిద్ద, జీడిపల్లి గ్రామాల రహదారుల పరిస్థితి గత కొన్ని నెలలుగా దయనీయంగా మారాయి. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్ల పై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరి దైనందిన జీవితాన్ని ఇది ప్రభావితం చేస్తోంది. ఈ తరుణంలో గ్రామస్తుల నిత్యజీవితాన్ని సులభతరం చేయాలన్న సంకల్పంతో బీజేపీ నాయకులు పూలగుర్ల కృష్ణారెడ్డి మరియు బండెల రామచంద్రారెడ్డి ముందుకు వచ్చి తమ స్వంత నిధులతో పాటు స్థానిక దాతల సహకారాన్ని సమకూర్చి, దెబ్బతిన్న రహదారుల పై మట్టిని కొట్టించి తాత్కాలికంగా రాకపోకలకు వీలుగా మార్గాన్ని సరిచేశారు. సామాజిక బాధ్యతను నిర్వర్తించడమే కాకుండా ప్రజాసేవకు తమ కట్టుబాటును చాటిచెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వాలు మారినా, గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు మారడం లేదని ముఖ్యంగా రోడ్ల స్థితిగతులు చాలాచోట్ల దెబ్బతిని శిథిలావస్థలోకి చేరుతున్నాయన్నారు. మౌలిక వసతులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తాత్కాలిక మరమ్మతులతో సమస్యలు పూర్తిగా పరిష్కారం కావు. ప్రభుత్వమే ముందడుగు వేసి పక్కా రహదారులు వేయాలి," అని కోరారు. సంతోషం వ్యక్తం చేసిన వాహనదారులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసిన గ్రామస్తులు,వాహనదారులు ఈ చర్యను హర్షిస్తూ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. నిత్యం ఇబ్బందులతో ప్రయాణిస్తున్న మాకు ఎంతో ఊరట కలిగించింది," అని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రజాసేవా చర్యలు మరింత నాయకత్వానికి మార్గం చూపుతాయని, ప్రభుత్వాన్ని స్పందింపజేసేలా పౌరుల సంఘటిత కృషి అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు.